కాలం కన్నా ముందు పరిగెత్తే ఆమె ప్రేమని ఎందుకు దూరం చేసుకుంది?

# ఫెమినిస్ట్ హద్దు

బాబ్జీ కథ

పందొమ్మిది వందల తొంభై ఒకటిలో...

కాకినాడ ముతక సామెతలో చెప్పినట్టు ముద్దుగా వుంది. చల్లని సముద్రపు గాలి మైఖేల్ జాక్సన్ పాటలా మీదమీదకు వస్తుంది. ఆ చల్లగాలికి నగరం మడోన్నా పాటలా వెర్రెత్తిపోతుంది.

నగరానికి చివర డేలీపార్టన్ చనుకట్టులా నిండుగా వున్న బంగళా. బంగళాముందు గార్డెన్‌లో కూర్చున్న పెద్దమనిషి ముఖంలో చంటి పిల్లవాడి చిరునవ్వుతో, సీతాఫలం చెట్టు కొమ్మమీద వాలిన పిచ్చికల జంటను చూస్తున్నారు.

గేటుతీసిన చప్పుడికటు చూశాడు.

సిల్వెస్టర్ స్టాలోన్, షరోన్ స్టోనూ కలిసొచ్చినట్టున్న జంట. ఆ జంటనుచూసి ఆహ్లాదంతో, ఆనందంగా, ఆహ్లాదంగా నవ్వాడు.

"డాడీ! ఇంటర్‌లో ఇతను నా క్లాస్‌మేట్" పరిచయం చేసింది. ఆ అమ్మాయి కంఠంలో అందంగా పలికే బౌన్‌షీల్డ్ గొంతు జీర.

"పేరోంటోయ్ చార్మింగ్!" అతని చేతిని ఆప్యాయంగా స్పృశిస్తూ.

"పేరు సత్యం. ఇక్కడే మెడిసిన్ మూడోయేడు" అంది.


"నేటివ్ ఈ వూరేనా"

"కాదండి. మాది అమలాపురం అవతల కొమరగిరిపట్నం"

"ఓ కోనసీమ కుర్రాడివన్నమాట"

సత్యం చిరునవ్వు నవ్వాడు.

"కోనసీమ చాలా అందమైన ప్రాంతమాయె! ఎప్పుడో పాతికేళ్ల దాటిందనుకుం



టాను. నావమీద బొబ్బర్లంక రేవుదాటి వెళ్లాను. అల్లుకుపోయిన పిల్లకాలువల మధ్య కొబ్బరి తోటల్తో సయ్యాటలాడే గోదావరి లంకల ఇసుకమీద కురిసిన వెన్నెల మరపురాని అపూర్వానుభవం"

"లాంచీలూ బ్రిడ్జిలూ ఎన్ని వచ్చినా ఇప్పటికీ కోనసీమ అందం చెక్కుచెదరలేదండి. అవే తోటలూ, అవే నావలు, అదే

వెన్నెల'' అన్నాడు.

''అవునోయ్! పారిశ్రామిక, రవాణా కాలుష్యాల మధ్య ఆంధ్రదేశం ఎంత అధ్వాన్నంగా తయారవుతున్నా, కోనసీమ అందం, కొల్లేటి చందం పెట్టని అలంకారాలే''

''అవునండి. అందమైన రెండు ప్రాంతాలూ ప్రక్క ప్రక్కనే వుండడం విచిత్రం'

''అందులో వింత లేదోయ్! భూమిపై సముద్రాలు ఏర్పడుతున్న కాలంలో...''

''డాడీ! నమస్కారం. అతను మెడికో, నేను ఆర్ట్స్ స్టూడెంట్‌ని. మాకు మీరు జియాలజీ క్లాస్ తీసుకుంటే ఎలా?మానవశరీర శాస్త్రమో, షేక్స్‌పియర్ కవిత్వమో అయితే పరీక్షలకన్నా పనికొస్తుందని నోరు మూసుకుని వింటాం'' అంది చంచల నవ్వి.

''వాటిగురించి నాకు బొత్తిగాతెలియదే''

''అయితే మాకు సైలెన్స్ క్లాస్ ఇవ్వండి' అంది సీరియస్‌గా.

ఆమెను కొట్టడానికి చెయ్యెత్తి ''అబ్బ! ఏమి మితిమీరి పోతున్నారు ఈ కాలం పిల్లలు? మా నాన్న రోజూ రెండు గంటలు వేదంమీద క్లాసు తీసుకునేవారు. మేం కిక్కురుమనకుండా వినవలసిందే'' అన్నారు.

తండ్రి దెబ్బకు జడిసినదానిలా సత్యం వెనక్కు పరుగుతీసి అతన్ని అడ్డంపెట్టుకుని అతని మెడమీద గడ్డం ఆన్చి ఇలా అంది. ''డాడీ! అప్పుడు మనల్ని బ్రిటిష్‌వాళ్ళ పరిపాలిస్తున్నారు. ఇప్పుడు మనది సర్వతంత్ర స్వతంత్ర దేశం''

''అంటే మీకు స్వతంత్రం వచ్చిందన్న మాట. ఏం చేస్తాం తప్పుతుందా'' అని సత్యం భుజంమీద తల ఆన్చి అతని చేతుల్తో తన చేతుల్ని పెనవేసి ఉన్న కూతుర్ని చూసి ''విషయమేమిటి?'' అని నవ్వాడు.

తండ్రి మాటల్తో కంగారుగా సర్దుకుని- ముందుకొచ్చి తల వంచుకుని నిలబడి ''సారీ డాడీ!'' అంది.

''సారీలు సరే! విషయమేమిటి?''

''నేను... నేను...'' బొటనవ్రేలు నేలకు రాస్తూ మాటలు మింగుతోంది.

''ఆ నువ్వు?''

''ఇతను... ఇతను'' తడబాటుతో మళ్లీ మాటలు మింగుతోంది.

''ఆ ఇతను?''

''ఎలా చెప్పాలో తెలియడంలేదు డాడీ!'' అంది మాటలు కూడబలుక్కుంటూ.

''ఆ అర్థమయింది'' అన్నాడాయన నవ్వి.

''పో డాడీ!'' అంది సిగ్గుతో తల వంచుకుని.

''మైడియర్ యంగ్‌బాయ్! నీ రొట్టె విరిగి నేతిలో పడిందోయ్!'' అన్నాడు అతని భుజం తట్టి.

సత్యంకూడా సిగ్గుతో నవ్వాడు.

''సరే మీ ఏకాంతాన్ని నేను భంగం చేయను. ఎందుకంటే మీరిద్దరూ మేడ్‌ఫర్ ఈచదర్‌లాగే వున్నారు. నాకు కొంచెం బయటపనుంది'' అని వెళ్లిపోయారాయన.

సీతాఫలపు కొమ్మమీద కిచకిమన్నాయి.

''నిన్నానుగా డాడీ ఓకే అయ్యారు. ఇక నీదే ఆలస్యం''

''ఏంటి?''

''పెళ్లికి''

''నా చదువు పూర్తికాకుండానే?''

''అబ్బ! అప్పటిదాకా నేనెలావుండేది?''

"ఇంకెంత రెండు సంవత్సరాలు"

"నీకేం తేలిగ్గా చెప్పావు. రెండేళ్ళంటే ఇరవై నాలుగు నెలలు, ఏడువందల ముప్పై రోజులు..."

"ఆగాగు. గంటలూ, నిమిషాలూ, సెకండ్లూ చెప్పేయకు. గుండాగిపోతుంది"

"నాకీ సంవత్సరం డిగ్రీ అయిపోతుంది. ఆడపిల్లకింక చదువెందుకని అమ్మకూడా అంటోంది."

"ఏయ్! ఆగు. మీ అమ్మగారి స్కూలు ఫైనలుకూడా వాళ్ల అమ్మగారు అదే అని వుంటారు. మీ అమ్మమ్మ ఐదోతరగతిక్కూడా వాళ్లమ్మగారు అదే అనివుంటారు"

"అయితే ఏమిటంటావు?"

"మీనాన్నగారు చదవమంటున్నారా?"

"అంటున్నారుగాని, నాకే ఈ వెధవ చదువు చిరాకేసుకొస్తుంది"

"అయితే ఏం చేద్దామని?"

"ఎంచక్కా పెళ్లిచేసుకుని ఒక బుజ్జిబాబుని కందామని" అని గారంగా అని చటుక్కున అతనిబుగ్గమీదముద్దుపెట్టింది.

"ఏయ్! ఏంటిది?" అని కంగారుగా బుగ్గ తుడుచుకుని "బుజ్జిబాబుల్ని, పెద్ద బేబీల్ని కంటానికి ఇంకా బోలెడు టైముంది గాని నా మాట విని చదువుకో"

"ఏమిటి ప్రేమ కథలా?"

"వేళాకోళంగాదు. ఈ రెండేళ్లూ నువ్వు పీజీ పూర్తిచేస్తే నా మెడిసిన్ కూడా పూర్తవుతుంది. అప్పుడు ఎంచక్కా మనం పెళ్లిచేసుకుని పదిమంది బుజ్జిబాబుల్ని, ఇరవైమంది పెద్ద బేబీల్ని కందాంగాని" అన్నాడు ఆమెని దగ్గరకు తీసుకుని.


"తప్పదంటావా?"

"తప్పదు. అంతేగాదు. ఇక్కడుంటే నీకు చదువు సాగదు. మీ డాడీ మమ్మీలతో హైదరాబాద్‌లో వుండి చదువు"

"అయ్యబాబోయ్! అమ్మమ్మ పెసరట్లు, నీ ప్రేమట్లు లేకుండా నేను బ్రతగ్గలవా?'' అంది గుండెలమీద చేయి వేసుకుని.

"అమ్మమ్మ పెసరట్లు మాటేమోగాని

## నెమలి కల



కలలో కనక డాన్సు చేస్తున్న నెమలి కన్పడ్తే మనకున్న కష్టనష్టాలు దూరం అవుతాయని, జీవితంలో ఆశ, ఉత్సాహం పెరిగి, మనసుని, వృత్తి క్రమక్రమంగా వృద్ధి పొందుతుందని, ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయని కొందరి నమ్మకం. కాబట్టి రోజూ పడుకోబోయే ముందు నర్తించే నెమలి బొమ్మని మీ బెడ్రూం ఎదురుగా తగిలించుకుని దాన్ని ధ్యానిస్తూ పడుకోండి. ఇవ్వాళ్టినుంచే ప్రయత్నించండి మరి!

— అచ్యుతుని రాజ్యశ్రీ

ప్రేమట్లు లేకుండా వుంటే మాత్రం సుబ్బరంగా బ్రతగ్గలవు'' అన్నాడు నవ్వి.

''వద్దు సత్యం! ప్లీజ్. అంతగా కావాలంటే ఇక్కడే వుండి చదూతాను'' గారంగా అతన్ని బ్రతిమాలుతూ.

''నా బుజ్జికదూ! నా మాటినాలి'' అని గడ్డం పట్టుకుని బుజ్జగిస్తూ ''రెండేళ్లు కళ్లు మూసుకుని చదూకున్నావంటే అప్పుడు నీకు కావలసిన ప్రేమట్లు పెడతాను'' అన్నాడు.

''ఛీ! నువ్వెప్పుడూ ఇంతే. ఇన్నాళ్లుగా లవ్ చేసుకుంటున్నామ్నాముగానీ, ఒక్క ముద్దన్నా ఇచ్చావా?''

''ఒక్క రెండేళ్లాగావంటే ఒక్క ముద్దన్నమాటేవిటి. ఇంకా కావలసినవన్నీ ఇస్తాను'' అన్నాడు ఆమె బుగ్గపై చిటిక వేస్తూ.

''అదేం కుదుర్దు. ఇప్పుడో ముద్దన్నా ఇస్తేగాని నీ మాట విన్ను'' అంది పేచీ పెడుతూ.

''ఏయ్! ఏమిటా మొండితనం?'' అన్నాడు చిన్నగా గదమాయిస్తూ.

''అవును. నేను మొండినే నేను అడిగింది ఇస్తేనే నీ మాట వింటాను'' మరీ మొండికేసింది.

''అంతేనా?''

''సరే...''

''నిజంగానా!'' అని ఆనందంగా ''హోయ్! ఈ రోజు ఎంత మంచిరోజు. ఏది కానీ!'' అంది కళ్లు మూసుకుని.

''మరీ చిన్నపిల్లవైపోతున్నావు''

''ఏయ్! ఇదిగో చిన్నపిల్ల అని చెప్పి, చిన్నపిల్లలకిచ్చినట్టు 'ప్చ్' టెలిఫోన్ ముద్దిస్తే ఒప్పుకునేది లేదు'' అంది ఖచ్చితంగా.

''హాలీవుడ్ ముద్దులెట్టుకుంటే పళ్ల జబ్బులొస్తాయి''

''వస్తే రానీ! నాకు హాలీవుడ్ ముద్దే కావాలి'' అని గారంగా పేచీ పెట్టింది.

''ఏం చేస్తాం. నీ ఖర్మ'' అని మూతి ముందుకు చాపాడు.

ముద్దుని చూడలేని నగరం చీకటి ముసుగేసుకొంది.

☆ ★ ☆

పందొమ్మిది వందల తొంభై మూడులో...

అందమైన హైదరాబాద్ నగరం ఫ్యాషా వదిలేసి మూసీనదిముందు సికిందరాబాద్ సిస్టర్‌తో కలిసి కాబరే డాన్స్ చేస్తుంది.

అన్న చేతిలో రూపం పొందిన బుద్ధుడు జలసమాధి తర్వాత జీసస్‌లా పునరుజ్జీవనం పొంది వేదికపై నిలబడి, ట్విన్‌సిస్టర్స్ నగ్ననృత్యం చూడలేనట్టు కళ్లు మూసుకున్నాడు.

జీవితపు మత్తు వదిలించుకోవడానికి వచ్చిన జనంతో కిటకిటలాడుతూ తిరణాల్లనీ, కోడిపందాల్నీ మరిపించే కోలాహలంతో నిండిపోయింది నగరంలో ప్రసిద్ధమైన పబ్.

ఓ ప్రక్కనున్న టేబుల్‌ముందు జంటలో యువకుడు బీరు త్రాగడానికి బెదురుతున్నాడు. అతని ఎదుట బీర్‌బాటిల్ ఎత్తి గుటకలు వేస్తున్న యువతి చంచల.

ఆ యువకుడు సత్యం. ఉదయం రైలు దిగాడు.

బాటిల్ దించి ''హాయ్'' అటు వస్తున్న యువకుడితో.

''హాయ్'' దగ్గరికొచ్చి కౌగిలించుకున్నంత పనిచేశాడు.

''మీట్ మై ప్రియాస్సి''

''హాయ్'' అని సత్యం చేయి గుంజి ''కమాన్ చెంచూ! అయ్ వాంట్ యూ'' అని ఆమెనో మూలకు లాక్కుపోయాడు.

ఆ వాతావరణం సత్యానికి ముళ్లమీద కూర్చున్నట్టుంది.

ఐదు నిమిషాల్లో వచ్చి ''సారీ! కంపెనీ డిస్టర్బెన్స్‌కి'' అంది.

''ఏయ్! ఏ మాటలా చాటుకెళ్లి వాడితో గుసగుసలు'' అన్నాడు అదోలా చూస్తూ.

''ముద్దుపెట్టుకొస్తున్నా'' అంది మూతి తుడుచుకుని.

''ఆ! నువ్వునేర్చుకునే చదువిదన్నమాట''

''ఏయ్! ఏమిటి ముసలి సణుగుడు?''

''అంటే?''

''మా తాతయ్యలా మాట్లాడుతున్నావు''

ఒక్క నిమిషం ఆమె ముఖంలోకి చూసి ''నీ కేరెక్టర్ చాలా దెబ్బతింది'' అన్నాడు.

''ఏయ్! నువ్వసలు మెడికోవేనా?''

''మెడికో అయినా, పీజీ అయినా లైఫ్ ప్రిన్సిపుల్స్ వుండాలి''

''ఏయ్ రాజకీయాలు మాట్లాడకు. నాకు చిరాకు''

''నువ్వేనా మాట్లాడేది? రెండేళ్లలో ఎలా మారిపోయావు?''

ఆమె కళ్లు పెద్దవిచేసి చూసి ''అంటే?'' అంది.

''మనిద్దరం ప్రేమించుకున్నాం. పెళ్లి కూడా చేసుకుందామనుకున్నాం''

''ఏయ్! బోరు! కాదన్నదెవరు?''

''మరి వాడితో ముద్దులాటలేమిటి?''

''ఓసి అదా! ఓన్లీ ఫన్''

''అంటే?''

''అబ్బ! ఈ పల్లెటూరి మొద్దుకెలా చెప్పాలో అర్థంకావడంలేదు''

అతను కోపంగా చూశాడు.

''కోపం తెచ్చుకోకోయి కుర్ర మహాదేవా! నువ్వు కొన్ని పట్నం పద్ధతులు నేర్చుకోవాలి''

''అంటే బార్లూ, డిస్కోలూ, ముద్దులా ?''



''డేటింగ్‌లుకూడా!''

''ఆ'' అతను డంగై నోరు తెరిచాడు'' ఇంక మన పెళ్లికి ఫుల్‌స్టాపు పెట్టుకోవచ్చన్న మాటేగా?''

''అబ్బ ఎందుకంత ఇదయిపోతావు? జస్ట్ ఫన్ అండ్ ఎంజాయ్‌మెంటే''

''అది పద్దతా?''

''కాదంటావా?''

''నేనొప్పుకోను. నువ్వు నా ఒక్కడి సొంతమే కావాలి''

''జెలసీనా?'' అంది నవ్వి.

''కాదు. మేడ్ ఫర్ ఈచదర్‌గా వుండాలి''

''అంటే మా తాతయ్యా అమ్మమ్మలానా?''

''పోనీ అలాగే అనుకో. ఏభై ఏళ్లపాటు ఒకరికోసం ఒకరు బ్రతకడం అన్నది గొప్ప ఆదర్శం''

''మళ్లీ నువ్వు రాజకీయాలు మాట్లాడకు. ఆ దర్శాలూ, సిద్ధాంతాలు అంటే నాకు చిరాకు. నువ్వా బీసీనాటి అయిడియాస్ వదులుకోవా?''

''అంటే''

''మనం ఒకరికొకరం ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకుంటాం. అది మన పర్సనల్ లైఫ్. బయటికొస్తే ఎవరి కెరీర్ వాళ్లదే. ఎవరి ఎంజాయ్‌మెంట్ వాళ్లదే''

''అంటే?''

''ఫరెగ్జాంపుల్ మనం ఇంట్లో కాఫీ తయారుచేసుకుని ఇద్దరం కలిసి తాగుతాం. నువ్వు హాస్పిటల్‌కెళ్లి, నేను నా జాబ్‌కి వెళ్లి ఎవరో తయారుచేసిన కాఫీలు నువ్వు నీదీ, నేను నాదీ త్రాగుతాం''

''అంటే కాఫీ, జీవితం ఒక్కటేనంటావా?''

''నీకెలా చెప్పాలో అర్ధంకావడంలేదు''

''ఇంక నువ్వేం చెప్పొద్దు. ఈ ద్వంద జీవితానికి గుడ్‌బై కొట్టేయ్! నిన్ను నువ్వు కంట్రోల్ చేసుకోలేకపోతే చదువుకే గుడ్‌బై కొట్టేయి. వెంటనే పెళ్లి చేసుకుందాం''

''అంటే పెళ్లిచేసుకుని ఇంటిదగ్గర కలలుకంటూ నీకోసం ఎదురుచూడాలన్నమాట. అంటే నువ్వింకా స్టోన్ ఏజ్‌లోనే వున్నావన్నమాట''

''అలా వెనక్కి పోతేనే నిజమైన ఆనందం పొందగలమేమో!?''

''ఇంక నువ్వు నాకు చెప్పకు. కంప్యూటర్ ఏజ్‌లో రాతియుగం మానవుని నిన్నే చూస్తున్నాను''

''అయితే ఏమిటంటావు?''

''నా జీవితం నాది, నా కెరీర్ నాది. ఆఖరికి భర్తమీదనైనా సరే పేరాసైట్‌లా బ్రతకను. నా శరీరంమీదగానీ, మనసుమీద గాని ఇంకొకరి అదుపు సహించను'' అంది సీరియస్‌గా.

''ఇంక పెళ్లికి అర్ధమేమిటి?''

''అదే నిన్ను క్వొశ్చన్ చేస్తున్నాను. నేను ఉద్యోగం చేసి సంపాదించుకొస్తాను. నువ్వింటిదగ్గర వుండి వంటచేస్తూ, బట్టలు గుంజుతూ నాకోసం ఎదురుచూస్తూ, కలలు కంటూ వుండగలవా?''

''బట్ అయామ్...''

''అవును. నువ్వు మగాడివి. నీ మగతానికి చిన్నతనం''

''అదికాదు...''

''ఇంక నువ్వు నాకేం చెప్పొద్దు. టీనేజ్

కుర్రతనంలో నిన్ను ఆరాధించాను. ప్రేమించాను. జీవితం నీతోనే పెనవేసుకోవాలని కలలుగన్నాను. ప్రపంచాన్ని చూసి, మారుతున్న కాలంతో నేనూ మారుతున్నాను. కాలంకన్నా ముందుకు పరుగెత్తాలని ఉవ్విళ్లూరుతున్నాను. నువ్వో ఇంకా వెనక్కిపోయి రాతియుగం మనిషివి కావాలనుకుంటున్నావు''

''అసలింతకీ ఏమంటావు?''

''జస్ట్ ఫ్రండ్స్‌గా విడిపోదాం''

''నిన్ను నా ప్రాణంలో ప్రాణంగా ప్రేమించాను. నువ్వు లేకుండా ఎలా బ్రతగ్గలను?''

''ఆ వలలో నేనింక చిక్కుదలచుకోలేదు''

''నువ్వు కాదంటే నాకాత్మహత్యే శరణ్యం''

''సారీ, నీ బ్రతుక్కోసం, నా బ్రతుకుని చంపుకోలేను. నీకంతగా చావాలనుంటే చావు. అయ్ కాన్ట్ హెల్ప్. గో ఎహెడ్

☆ ★ ☆

